‘పల్లా’ కోలుకోవాలని పూజలు

పోతిరెడ్డిపల్లి చిన్నషిర్డీ క్షేత్రంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జూన్ 15 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని పోతిరెడ్డిపల్లి చిన్న షిర్డీ క్షేత్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేరిట గోత్రనామార్చన నిర్వహించడంతో పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని వేడుకున్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కొండాపూర్ గట్టు మల్లన్న ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే కోలుకోవాలని పూజలు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్15: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయంలో బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు జరిగిన ప్రమాదంపై కొంతమంది చిల్లరమల్లర విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు నాచగోని వెంకట్‌గౌడ్, చొప్పరి సాగర్, బర్మ రాజమల్లయ్య, కంకణాల శ్రీనివాస్, నలుగొప్పుల రాములుగౌడ్, తాళ్లపల్లి భిక్షపతి, దేవునూరి దేవదాసు, దాసరి పురుషోత్తం, గోనె పల్లి మల్లేశం, మేడిచెల్మి రాములు, శ్రీరాముల సత్తయ్య, ఆరె జగన్, రచ్చ నర్సయ్య, సుందరగిరి యాదగిరి పాల్గొన్నారు.

కొండాపూర్‌లో..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ధూళిమిట్ట మండలం కొండాపూర్ గట్టు మల్లన్న ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాదావత్ రేఖాశ్రీనివాస్, నాయకులు బావు కనకయ్య, ఎనగందుల యాదగిరి, దుడ్డెల విజయ్ , రామోజీ, మంద సురేశ్, పెట్టుగడి రవి, లింగాల సంపత్, కోడం ప్రకాశ్, సుమన్ పాల్గొన్నారు.

జనగామ ఎమ్మెల్యే కోలుకోవాలని సర్వమత ప్రార్థనలు

చేర్యాల రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జూన్15: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేర్యాల పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు సర్వమత ప్రార్థనలు చేశారు. పట్టణంలోని రామాలయం, మసీదు, చర్చిల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రార్థనలు, పూజలు చేశారు. పార్టీ శ్రేణుల సమక్షంలో మతపెద్దల చేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర రావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పట్టణ కార్యదర్శి బూరగోని తిరుపతిగౌడ్, నాయకులు మంచాల కొండయ్య, శివగారి అంజయ్య, యాట యాదగిరి, పచ్చిమడ్ల సిద్ధిరాములు, ఇన్నారెడ్డి, పచ్చిమడ్ల మానస, నర్ర ఐలయ్య, చింతల పరశురాములు, యాట భిక్షపతి, రాళ్లబండి పరిపూర్ణం, కామల్ల అనిల్, కూరపాటి మధు,



యాదగిరిగుట్టలో పాదయాత్ర ముగించిన భూమిగారి రాజేందర్

పాక బాలయ్య, అవుశెర్ల కిశోర్, భాస్కర్ పాల్గొన్నారు.

ముగిసిన పాదయాత్ర..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ చేర్యాల పట్టణానికి చెందిన భూమిగారి రాజేందర్ యాదగిరిగుట్ట వరకు చేపట్టిన పాదయాత్ర ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేసి ఆలయం వద్ద ముడుపుకట్టినట్లు తెలిపారు.యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దీవెనలతో ఎమ్మెల్యే ఆరోగ్యంగా తిరిగి వచ్చి జనగామ నియోజకవర్గ ప్రజలకు సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు.

వైభవంగా ఎల్లమ్మబోనాలు

హుస్నాబాద్‌లో బోనాల ఊరేగింపు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 15: హుస్నాబాద్‌లో ఆదివారం ఎల్లమ్మబోనాలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సాయంత్రం ప్రారంభమైన బోనాల ఊరేగింపు వివిధ వార్డుల గుండా మల్లెచెట్టు వరకు చేరుకుంది. డప్పు చప్పుళ్లు, పంబాల, బైండ్లవారి జమిడికల సవ్వడి, శివసత్తుల పూనకాలతో వందలాదిమంది మహిళలు బోనాలను నెత్తినపెట్టుకుని ఊరేగింపుగా బయలుదేరి రేణుకా ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కుటుంబసభ్యులతోపాటు స్థానిక గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

దోస్తు మూడో విడత ప్రారంభం

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రం

సిద్దిపేట టౌన్, జూన్ 15 : దోస్తు మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైందని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ (దోస్తు) మూడో విడత ప్రక్రియ ఈనెల 19 వరకు కొనసాగుతుందన్నారు. డిగ్రీలో విద్యార్థులు సరైన అవగాహనతో కోర్సులు ఎంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యా బోధన, నిష్ణాతులైన అధ్యాపకులు, సకల సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు మొదటి, రెండో విడతలో రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు మూడో విడత కొత్తగా రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని, వైబ్ ఆప్షన్స్ ఈనెల 19 వరకు ఇచ్చుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 23న సీట్లు కేటాయిస్తామని చెప్పారు. మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 23 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారు 24 నుంచి 28 మధ్య వ్యక్తిగతంగా కళాశాలను సందర్శించి ధ్రువపత్రాలు సమర్పించాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏమైనా టెక్నికల్ సమస్యలు తలెత్తినప్పుడు కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జిల్లా హెల్ప్ లైన్ కేంద్రాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు.

విజ్ఞాన గనులు.. గ్రంథాలయాలు

గజ్వేల్ గ్రంథాలయంలో అభ్యర్థులకు సూచనలు చేస్తున్న టీవై రాజు ఫౌండేషన్ చైర్మన్ రాజు (ఫైల్)

ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేస్తున్న గ్రంథాలయ పుస్తకాలు (ఫైల్)

- 36 గ్రంథాలయాలు ఏర్పాటు చేసిన టీవై రాజు ఫౌండేషన్
- గజ్వేల్‌లో పోటీ పరీక్ష అభ్యర్థులకు ఉచిత శిక్షణ
- ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు
- ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యం

గజ్వేల్, జూన్ 15: గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో టీవై రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. వేలాది పోటీ పరీక్షల పుస్తకాలు, కంప్యూటర్లు, ఉచిత శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే సందేహాల నివృత్తి చేయిస్తున్నారు. పుస్తక పఠనం చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల పుస్తకాలతో గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రంథాలయాలు ఏర్పాటే లక్ష్యంగా గజ్వేల్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది తలకొక్కుల రాజు టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 36 గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు.

టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా ..

గజ్వేల్ పట్టణానికి చెందిన తలకొక్కుల రాజు టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా గ్రంథాలయాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే సొంత డబ్బులతో పాఠశాలలు, కళాశాలల్లో 36 శాశ్వత గ్రంథాలయాలు ఏర్పాటు చేసి వాటిలో రూ.17.40లక్షల విలువైన పుస్తకాలను పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం సమకూర్చారు. నియోజకవర్గవ్యాప్తంగా వంద గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో తీసుకొచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంత అభ్యర్థులు అధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా చూస్తున్నారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన పాఠశాలల్లోని గ్రంథాలయాల్లో వివిధ రకాల పుస్తకాలు, రెండు బీరువాలు, మ్యాగజైన్లు అందజేశారు. ప్రతి నెలా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి వారిలో ప్రేరణ కల్పిస్తున్నారు.

గజ్వేల్‌లో సొంత భవనంలో...

గజ్వేల్ పట్టణంలో టీవై రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం సొంత భవనంలో కొనసాగుతున్నది. అందులో నాలుగు వేల పుస్తకాలు అందుబాటులో ఉండగా 80వేల పుస్తకాలను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు గ్రూప్స్, సివిల్స్, ఎస్సై, కానిస్టేబుల్, డీఎస్సీ ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇక్కడ చదువుకున్న వారిలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు కూడా ఉన్నారు. ఇందులో టీవై రాజు వెబ్ సైట్ ద్వారా మరింతగా సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుం టీవై రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో రాగానే త్వరలోనే శిక్షణ ప్రారంభించనున్నారు. గతంలో పోటీపరీక్షల కోసం చాలా మంది అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు.

ఉన్నత స్థాయిలో స్థిరపడాలి

గజ్వేల్ ప్రాంత అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలి. గజ్వేల్‌లో అందరికీ అందుబాటులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలు సమకూర్చాను. రాబోయే రోజుల్లో గ్రంథాలయాలను మరింత విస్తృతంగా ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు తోడ్పాటునందిస్తా.

–టి.రాజు, టీవై రాజు ఫౌండేషన్ చైర్మన్, గజ్వేల్

గంగరేగు చెట్టు ప్రాంగణంలో భక్తుల సందడి

‘మల్లన్న’ క్షేత్రంలో భక్తుల రద్దీ

చేర్యాల, జూన్ 15 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తుల సంద డి నెలకొన్నది. సుమారు 15 వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపాయి.శనివారం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తు లు ఆదివారం స్వామివారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగుచెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొందరు భక్తులు స్వామివారి నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు.మరికొందరు రాతి గీరల వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు.క్షేత్రానికి వచ్చిన భక్తుల కు ఈవో అన్నపూర్ణ, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్,పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది,అర్చకులు, ఒగ్గు పూజారులు సేవలందించారు.

పాలన చేతకాకే బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 15: కాంగ్రెస్ నాయకులకు పాలనచేత కాక బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ధన సంపాదన కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. ప్రజలకు సేవచేయాలనే ఆలోచనలు లేకుండా కాంగ్రెస్‌నాయకులు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కన్నోజు రామకృష్ణ, నాయకులు ధీకొండ ప్రవీణ్, మేకల వికాస్‌యాదవ్, భూక్యా రాజునాయక్, పాకాల శ్యామ్, అరవింద్‌గౌడ్, వెర్పినాయక్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

మాట్లాడుతున్న మందపవన్

సిద్దిపేట,జూన్15: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎర్ర గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కిష్టపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన సీపీఐ సిద్దిపేట పట్టణ 16వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు ఎర్ర జెండానే భరోసా అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాల్లో అర్హులకు ప్రాధాన్యం ఇచ్చేలా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రతి పంచాయతీ,పట్టణంలో సీపీఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు స్పందించాలని పిలుపునిచ్చారు..అనంతరం సీపీఐ సిద్దిపేట పట్టణ నూతన కమిటీకి సంబంధించి 17మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా గజబీంకార్ బన్సీలాల్, పట్టణ సహాయ కార్యదర్శులుగా ఎస్కె హరిఫ్, కర్ణాల చంద్రం,కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, అందె అశోక్, పిట్టల మల్లేశం,మిట్టపల్లి సుధాకర్,బెక్కంటి సంపత్,వేల్పుల ప్రసన్నకుమార్, భిక్షపతి, శ్రీనివాస్, రాజు,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యయోగం

యోగా చేస్తున్న సాధకులు

సిద్దిపేట టౌన్, జూన్ 15 : యోగా సాధనతో ఆరోగ్యయోగం సిద్ధిస్తుందని వ్యాస మహర్షి యోగా శిక్షకుడు తోట సతీశ్ అన్నారు. సిద్దిపేట గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఉచిత యోగా శిక్షణ తరగతులు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా భారతీయుల ప్రాచిన వైద్య సంపద అని గుర్తుచేశారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఆర్యోగంపై దృష్టి పెట్టడం లేదని ..యోగా విద్యను మన జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు సాధకులతో యోగాసనాలను సాధన చేయించారు.ఈ నెల 21వరకు ఉచిత యోగా శిక్షణ శిబిరం దేవాలయ ఆవరణలో కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్, సాధకులు పాల్గొన్నారు.

రాష్ట్రమంతా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, జూన్ 15: రాష్ట్రమంతా వర్షాలు కురిసి పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని బీసీసంక్షేమం, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. హుస్నాబాద్‌లో ఆదివారం మంత్రి పొన్నం దంపతులు స్థానిక పోచమ్మఆలయం, రేణుకా ఎల్లమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సక్రమంగా ప్రజల్లోకి వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా రేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో పనుల తీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయసంస్థచైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆలయ ఈవో కిషన్‌రావు, ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు పూదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కలెక్టర్

కలెక్టర్ హైమావతి ఆదివారం హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ హైమావతికి మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సీపీఐ జిల్లాకార్యదర్శి మంద పవన్ కలెక్టర్‌ను శాలువాలతో సన్మానించారు. హుస్నాబాద్ ఏసీపీ సదానందం కలెక్టర్‌కు మొక్క అందజేసి స్వాగతం పలికారు.

ఆకునూరులో బస్‌షెల్టర్ ప్రారంభం

ఆకునూరులో బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న క్లబ్ గవర్నర్ వెంకట్‌రెడ్డి

చేర్యాల, జూన్ 15 : మండలంలోని ఆకునూరులో లయన్ ఆకుల రమేశ్‌గౌడ్ తన తండ్రి ఆకుల రాజయ్య జ్ఞాపకార్థం నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఆదివారం లయన్స్‌క్లబ్ గవర్నర్ కుందూరి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ గవర్నర్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరులో బస్‌షెల్టర్ లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు రమేశ్ తన సొంత డబ్బులు రూ.4లక్షలతో బస్‌షెల్టర్‌ను నిర్మించినట్లు తెలిపారు. బస్‌షెల్టర్‌ను ప్రారంభించిన క్లబ్ ప్రతినిధులతో పాటు నిర్మాణ దాత రమేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ దీపాంజలి, ప్రతినిధులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఆకుల భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, పుర్మ వెంకట్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, పెద్ది రమేశ్, యాంసాని లక్ష్మణ్, పెద్ది తిరుపతిరెడ్డి, కల్కి రమేశ్, ఆకుల రమేశ్, కొక్కుల సురేందర్, మంచాల కొండయ్య, గ్రామ నాయకులు కర్రెడ్ల మాధవరెడ్డి, బోయిని రాజు, మంతపురి లక్ష్మణ్, ఆకుల రాజు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సరస్వతీమాత సేవలో కలెక్టర్ హైమావతి

వేదపండితుల నుంచి ఆశీర్వచనం తీసుకుంటున్న కలెక్టర్ హైమావతి

వర్గల్,జూన్15: జిల్లా నూతన కలెక్టర్‌గా కె.హైమావతి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదివారం సాయంత్రం వర్గల్ విద్యాసరస్వతీమాత సేవలో గడిపారు. ఈసందర్భంగా ఆలయవ్యవస్థాపక అధ్యక్షుడు యాయవరం చేంద్రశేఖరశర్మసిద్ధాంతి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు పూర్ణకుంభంతో వేదపండితులు స్వాగతం పలికారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్‌కు చంద్రశేఖరశర్మ సరస్వతీమాత జ్ఞాపిక అందజేశారు.

వికసించిన బ్రహ్మ కమలం

సిద్దిపేట టౌన్, జూన్ 15 : పట్టణంలోని గణేశ్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొందయ్య ఇంట్లో శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో బ్రహ్మకమలం వికసించింది. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు పెద్ద ఎత్తున టీచర్ బొంద య్య ఇంటికి చేరుకొని బ్రహ్మకమలాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నెలవారి ప్రమోషన్లు చేపట్టాలి

గజ్వేల్, జూన్ 15: విద్యాశాఖలో ప్రభుత్వం నెలవారి ప్రమోషన్లు చేపట్టాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి కోరారు. గత సంవత్సరం ప్రమోషన్లు చేపట్టి పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేసిందని, సంవత్సర కాలంగా వివిధ స్థాయిల్లో అనేక ఖాళీలతో ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభంతో సబ్జెక్టుల కొరత ఏర్పడిందన్నారు. గతంలో మాదిరిగా నెలవారీగా ప్రమోషన్ల ప్రక్రియను చేపట్టాలని కోరారు.

త్వరలో అందరినీ కలుస్తా

చేర్యాల, జూన్ 15 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం నియోజకవర్గ ప్రజలకు యశోద దవాఖాన నుంచి ఒక వీడియో విడుదల చేశారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం..మీ అందరి దీవెనలు, ప్రార్థనలతో కోలుకుంటున్నా.. త్వరలో మీ అందరినీ కలుస్తా...అనుకోకుండా ఈ నెల 11న బాత్‌రూమ్‌లో జారిపడిన ఘటనలో తాను దవాఖానలో చేరాను. వైద్యులు తనకు మేజర్ సర్జరీ చేశారు. వైద్యుల సూచనల మేరకు రెండు వారాలు విశ్రాంతి తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలు,బంధుమిత్రులు, అభిమానులు ఇక్కడి వచ్చారు కానీ వారిని కలువలేకపోయినట్లు తెలిపారు.త్వరగా తాను కోలుకుని మీ కష్టనష్టాల్లో పాలుపంచుకుంటానని, మీరు కొన్ని రోజుల పాటు ఓపికతో ఉండాలని, ఇక్కడి పరిస్థితులను మీరు అర్థం చేసుకుంటారని కోరుకుంటున్నానని చెప్పారు. మీరు నాకోసం పడుతున్న బాధ, చూపిస్తున్న ప్రేమ, చేస్తున్న పూజలకు తాను అన్ని విధాలుగా ధన్యుడన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మద్దూరు(ధూళిమిట్ట), జూన్15: అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన మద్దూరు మండలం రేబర్తిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. మద్దూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొమ్మ రాజయ్య అనే వ్యక్తి ఇంట్లో యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లికి చెందిన గుగులోత్ లక్ష్మి అనే మహిళ అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు మద్దూరు పోలీసులకు సమాచారం అందింది. దీంతో హెడ్‌కానిస్టేబుల్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ దిలీప్ సోదాలు నిర్వహించి సుమారు